క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈనెల 2న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. జీఆర్ గుట్ట, చార్‌బౌళి, నిజాంపుర, జేపీఎన్ రోడ్డు, ఫ్రూట్ మార్కెట్, మండిబజార్ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఓసిటీ, క్రిష్టియన్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే, హనుమకొండలోని గోకుల్‌నగర్, వికాస్ నగర్, అశోక కాలనీ, అంబేడ్కర్ భవన్, బీరకుంట ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హసన్‌పర్తి: ఎల్లాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని సీతంపేట, ఎల్లాపురం, ఎస్సార్ యూనివర్సిటీ, ఆర్బిట్ పాఠశాల ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ మౌనిక తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు

విద్యారణ్యపురి: ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని, మౌలిక వసతులు కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాచకొండ రంజిత్ డిమాండ్‌చేశారు. హనుమకొండలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించగా చాలా బడులు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, స్కావెంజర్లు లేకపోవటంతో పారిశుద్ధ్యం పడకేసిందని వాపోయారు. అర్జున్, మర్రి మహేష్ పాల్గొన్నారు.

ఎంపీ బలరాం నాయక్‌కు సన్మానం



హన్మకొండ కల్చరల్: మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌ను వరంగల్ తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి ప్రొఫెసర్ భుక్యా బాబురావు హనుమకొండలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. బలరాంనాయక్‌ను కలిసిన వారిలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోరిక ఈశ్వర్ సింగ్ నాయక్, ఎస్టీ సెల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు బానోత్ నవీన్ నాయక్, రిటైర్డ్ డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన సదస్సు

నయీంనగర్: మహిళా చట్టాలపై మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్ సభ్యులు అవగాహన కల్పించారు. హనుమకొండ వన్ షాపింగ్ మాల్‌లో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సఖి వన్‌స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సిలర్ ఏ.శ్రీదేవి మాట్లాడుతూ బాధిత మహిళలు, బాలికలు 181, 0870 2452112 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కేస్ వర్కర్ వినీల, కల్యాణి, స్వర్ణలత, మానస పాల్గొన్నారు.

'బీఎన్ఎస్' తొలి కేసు నమోదు

వరంగల్: ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) -1860 స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) -2023 చట్టం అమలుల్లోకి వచ్చింది. ఈక్రమంలో ఏనుమాముల పోలీస్‌స్టేషన్ తొలి కేసు నమోదు అయిందని ఎస్సై పోగుల శ్రీకాంత్ తెలిపారు.

ఖిలా వరంగల్: దేశవ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి అమలుల్లోకి వచ్చిన కొత్త నేరం, న్యాయ చట్టాల కింద వరంగల్ నగరంలోని మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో తొలి కేసు నమోదైనట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య వివరించారు.

45 నిమిషాల్లో ఛేదించిన కేసు

ఖిలా వరంగల్: ఓ యువకుడు చనిపోతున్నానని వాట్సాప్ చేసి ఇంటి నుంచి వెళ్లగా, ఫిర్యాదును స్వీకరించిన 45 నిమిషాల్లోనే కేసును మిల్స్‌కాలనీ పోలీసులు ఛేదించారు. ఈమేరకు ఆ యువకుడిని అతని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు.

గోపాల్‌పూర్‌లో చోరీ

హసన్‌పర్తి: కాకతీయ పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీనివాస కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాలజీ నాయక్ ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి రాయపర్తి మండల కేంద్రంలో జరిగిన శుభకార్యానికి వెళ్లారు. సోమవారం రాత్రి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు ధ్వంసం చేసి కనిపించాయి. ఈక్రమంలో 8 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు బాధితుడు స్థానిక పోలీసు స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశాడు.

డీఎస్సీ వాయిదా వేయాలి

విద్యారణ్యపురి: డీఎస్సీ పరీక్షలు వాయిదా వేసి, మెగా డీఎస్సీ నిర్వహించాలని ఏబీఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. హనుమకొండలోని లైబ్రరీ ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ మాట్లాడారు. ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దార సురేష్, ఏబీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జ్ మచ్చ పవన్‌కల్యాణ్, బాధ్యులు పాల్గొన్నారు.

వైద్యులు నిస్వార్థ సేవకులు

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో పలువురు వైద్యులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు, ముఖ్యఅతిథులు మాట్లాడుతూ వైద్యులు నిస్వార్థ సేవకులని, కనిపించే దైవాలతో పోల్చారు. కోవిడ్ సమయంలో వారు చేసిన సేవలను కొనియాడారు. - సాక్షి నెట్‌వర్క్



హన్మకొండ అర్బన్: విజయచందర్ రెడ్డి, వైద్యులను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు



కాశిబుగ్గ: సంరక్ష ఆస్పత్రిలో వైద్యులను సన్మానిస్తున్న బ్రహ్మకుమారీలు



కాజీపేట రూరల్: రైల్వే డాక్టర్లను సన్మానిస్తున్న కాజీపేట రైల్వే ఎస్సీ, ఎస్టీ నాయకులు



హసన్‌పర్తి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..



వరంగల్ చౌరస్తా: వరంగల్ మేదరివాడలో..

వైద్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దు

ఎంజీఎం: ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగిని ఆస్పత్రికి తీసుకొచ్చినప్పుడు వైద్యులు చికిత్స అందిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఆ రోగి మృతి చెందినప్పుడు మృతుల బంధువులు ఆస్పత్రులపై దాడులు జరిగినా, ఆందోళనలు చేసినా ఆ సమయ్యంలో వైద్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళీప్రసాద్ సూచించారు. డాక్టర్ బీసీ రాయ్ జయంతిని పురస్కరించుకుని వరంగల్ ఐఎంఏ హాల్‌లో వైద్యుల దినోత్సవాన్ని ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ అన్వర్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కాళీప్రసాద్ మాట్లాడుతూ వైద్యులకు ఏదైనా సమస్య తలెత్తినప్పుడు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోరారు. అనంతరం సీనియర్ వైద్యులను సన్మానించారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఐఎంఏ ప్రతినిధులు

కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య, ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఐఎంఏ రాష్ట్ర ప్రతినిధులు శేషమాధవ్, విజయ్‌చందర్ రెడ్డి, నల్లా సురేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, డాక్టర్ సుదీప్, డాక్టర్ బందెల మోహన్‌రావు, సుధీర్, కొత్తగట్టు శ్రీనివాస్, నాగార్జునరెడ్డి, కంకణాల మల్లేశం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎదుగుదలకు విద్యే ప్రధానం

హసన్‌పర్తి: మనిషి ఎదగడానికి విద్యే ప్రధానమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ చైర్మన్ పరశురాములు సూచించారు. 56వ డివిజన్ పూరిగుట్టలోని సాయి స్పందన పాఠశాలలో ఫ్రెషర్స్‌డే, పేరెంట్స్ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలకు ప్రభుత్వం చేయూతనిస్తోందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హెచ్‌ఎం అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ జిల్లా కమిటీ సభ్యుడు డాక్టర్ పి.సుధాకర్, బాలల పరిరక్షణ విభాగం అధికారి మౌనిక, సాయి ట్రస్ట్ కార్యదర్శి టి.లింగమూర్తి, కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీకేఎంలోని సమస్యలు పరిష్కరించాలి

ఎంజీఎం: సీకేఎం ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐద్వా వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. సీకేఎం ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలపై సోమవారం సర్వే నిర్వహించారు. గర్భిణులు రక్తహీనతో బాధపడుతున్నారని, ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ లేనందున అనేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. రక్తం కోసం ఎంజీఎం ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోందని వాపోయారు. ఆస్పత్రిలో కనీసం తాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు.

సైక్లింగ్‌లో హెడ్ కానిస్టేబుల్ ప్రతిభ



మడికొండ: కేరళ రాష్ట్రంలో నిర్వహించిన సైకిల్ పోటీల్లో (సమ్మర్ సైకిల్ చాలెంజ్ 40రోజుల్లో వేయి కిలోమీటర్లు) మడికొండ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రశంసపత్రం, మెడల్ అందుకున్నారు. ఈమేరకు ఆయనను మడికొండ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ సోమవారం అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

'సీఎంను విమర్శించే అర్హత లేదు'



మాట్లాడుతున్న తోట వెంకటేశ్వర్లు

హన్మకొండ చౌరస్తా: అభివృద్ధిని విస్మరించి స్వార్థ రాజకీయాలు చేసిన మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డిలకు సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే అర్హత, నైతిక హక్కు లేదని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు అన్నారు. హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరగంట పాటు వర్షం మొస్తే ముంపునకు గురవుతున్న ప్రాంత ప్రజల సంక్షేమం, కనీస చర్యలు చేపట్టని వినయ్‌భాస్కర్.. సీఎం పర్యటనపై విమర్శలు చేయడం శోచనీయమని ఎద్దేవాచేశారు. హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్‌ఖాన్ మాట్లాడుతూ గత సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమైతే, ప్రజా నాయకుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక వరంగల్‌కు ప్రాధాన్యత ఇస్తూ, నగరాభివృద్ధిపై సమీక్షిస్తే మాజీ ఎమ్మెల్యేలు జీర్ణించుకోలేపోతున్నారని ఆరోపించారు. సమావేశంలో కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ, ఏనుగుల మానస, మాజీ కార్పొరేటర్లు అబుబక్కర్, తాడిశెట్టి విద్యాసాగర్, నాయకులు కుమార్‌యాదవ్, రామకృష్ణ, కల్లూరి పవన్ పాల్గొన్నారు.

కార్మిక పక్షపాతి రమేష్‌బాబు

హన్మకొండ చౌరస్తా: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక శాఖ ఉప కమిషనర్‌గా రమేష్‌బాబు అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి అని ఉమ్మడి వరంగల్ జిల్లా కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ అలుగోజు కృష్ణమూర్తి కొనియాడారు. యూనియన్ ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో డీసీఎల్‌గా పదవీ విరమణ పొందిన రమేష్‌బాబుకు సోమవారం ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబును సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు, కార్పెంటర్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు



రమేష్‌బాబును సన్మానిస్తున్న నాయకులు

వీణవంక సదానందం, కార్యదర్శి రాళ్లబండి వీరాచారి, వేమునూరి సోమేశ్వర్, కత్రోజు లింగాచారి, రాజేశ్వర్, వెంకన్న, జగన్, బ్రహ్మాచారి, రాజేష్, రామకృష్ణ, యాకాంతం, వెంకటేశ్వర్లు, సంపత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి



ధర్నా చేస్తున్న నాయకులు

కాశోజీ సెంటర్: కేంద్రంలోని బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక విధానాలు, చట్టాలను ఉపసంహరించుకోవాలని ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ సత్యశారదాదేవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ, కనకం సంధ్య, నాయకులు సుంచు జగదీశ్వర్, కుమారస్వామి, మల్లికార్జున్, రమేష్, నర్సయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

హన్మకొండ: రాష్ట్రవ్యాప్తంగా మత్స్య సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ కోరారు. హనుమకొండలోని మెపా కేంద్ర కార్యాలయంలో సోమవారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య సహకార సంఘాల కమిటీల కాల పరిమితి ముగిసినందున వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ప్రతీ గ్రామంలో ముదిరాజ్ మత్స్యకారులకు ఎన్నికలపైన అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో



మాట్లాడుతున్న పులి దేవేందర్

రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, నాయకులు రాజ్‌కుమార్, మహేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయిలో సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు



విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయిలు

దేశాయిపేట: నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో శ్రీచైతన్య టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు ఆ విద్యార్థులకు ఎల్‌బీనగర్‌లోని పాఠశాలలో ప్రశంస పత్రాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు 10వ తరగతి చదువుతున్న ఎం.పల్లవి, ఎల్.శివ గణేష్, 9వ తరగతి సాయి స్నేహిల్, శ్యామల ధనుష్, సాయి ప్రజీత్, ప్రసాద్, 8వ తరగతికి చెందిన కె.శ్రేయ, బి.కీర్తన, ఎస్.రుత్విక్‌రెడ్డి బృందంలా ఏర్పడి స్పేస్ కాలనీ అనే నమూనాను రూపొందించారని అన్నారు. ఆ నమూనా ప్రపంచ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం చేతన్, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ తిరుమలరెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మి, డీన్ యుగేందర్, సిబ్యాచ్ ఇన్‌చార్జ్ జనార్దన్, విజయలక్ష్మి, శివాని పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సానుకూల జీవనంతో ఆరోగ్యం

కేయూ క్యాంపస్: సానుకూల జీవనంతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. కేయూలోని అకడమిక్ కమిటీ హాల్‌లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగి ఎం.సుజాతను సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణతో లభించిన సమయాన్ని కుటుంబం, వ్యక్తిగత ఆసక్తులు, ఆరోగ్యం కోసం వెచ్చించాలని సూచించారు. ఉద్యోగ విరమణ సహజమని, ఒకింత బాధాకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అకడమిక్ ఆడిట్ డీన్ ప్రొఫెసర్ హనుమంతు, కేయూ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు డాక్టర్ కోల శంకర్, డాక్టర్ మహ్మద్ హబీబుద్దీన్, సూపరింటెండెంట్ భాస్కర్, ఉద్యోగ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

బదిలీ అయిన టీచర్లను రిలీవ్ చేయాలి

విద్యారణ్యపురి: ఎస్జీటీ బదిలీల్లో భాగంగా బదిలీ ఆర్డర్స్ పొందిన ప్రతీ ఉపాధ్యాయుడిని రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పిన్నింటి బాలాజీరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రేషనలైజేషన్ పేరుతో వారిని బదిలీ చేసినప్పటికీ అదే పాఠశాలలో కొనసాగించడం సరికాదని పేర్కొన్నారు. ఈ బదిలీల్లో అంతర్గతంగా రేషనలైజేషన్ పాటించి ఉపాధ్యాయ పోస్టులను తగ్గించి చూపించారని తెలిపారు. మళ్లీ రేషనలైజేషన్ పేరుతో బదిలీ అయినప్పటికీ వారిని రిలీవ్ చేయకపోవడం సరికాదని పేర్కొన్నారు.

విరమణ పొందిన ఉద్యోగి రహీంకు సన్మానం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ దూర విద్యా కేంద్రంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన రహీంను డైరెక్టర్ ప్రొఫెసర్ రాంచంద్రం, ఉద్యోగులు సోమవారం సన్మానించారు. రహీం విధినిర్వహణలో అందించిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ నర్సింహచారి, దూరవిద్యా కేంద్రం సైన్స్ కోర్సుల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వెంకట గోపీనాథ్, డాక్టర్ సంగని మల్లేశ్వర్, డాక్టర్ జగన్, డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ కొట్టె భాస్కర్ పాల్గొన్నారు.

ఉత్తమ రైతులకు ఘన సన్మానం

ఖిలా వరంగల్: రైతు దినోత్సవం సందర్భంగా వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భీమారం సభ్యులు జారతి సత్యనాథ్ పద్మ ఆధ్వర్యంలో ఉత్తమ రైతులను సోమవారం సన్మానించారు. ముఖ్యఅతిథులు జోన్ చైర్‌పర్సన్ రాజారాం, వైస్ ప్రెసిడెంట్ దుగ్యాల ప్రసాద్‌రావు, సొసైటీ అధ్యక్షుడు కేడల జనార్దన్ హాజరై ఎంపిక చేసిన ఐదుగురు రైతులను సన్మానించారు.

పూల అలంకరణలో మల్లన్న

కాజీపేట: కాజీపేట భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు జరిపించారు. మల్లికార్జునుడికి పూలతో అందంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎంపీ అరవింద్‌కు పరామర్శ

కాశిబుగ్గ: నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సోమవారం పరామర్శించారు. అరవింద్ తండ్రి శ్రీనివాస్ అనారోగ్య సమస్యలతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

హన్మకొండ చౌరస్తా: రికార్డ్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ పద్మాక్షిరోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులకు రికార్డ్ సర్వీస్ సొసైటీ సభ్యులు సోమవారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం చిరుధాన్యాల పూర్తి సమాచారాన్ని తెలిపే వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త రేణుకింది శ్రీనివాస్, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, సొసైటీ సెంట్రల్ కోఆర్డినేటర్ కుసుమ కవిత, అధ్యక్షుడు కుసుమ సురేష్, వేణుగోపాల్, రమేష్, ప్రకాష్, శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

టై, బెల్టుల అందజేత

కాజీపేట రూరల్: కాజీపేట దర్గా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎన్నారై మోహిత్ మైత్రేయ పుట్టిన రోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు వెంకట సాంబశివరావు, లక్ష్మిశైలజ, సోదరుడు కార్తికేయ సాయి సహకారంతో వారి ప్రతినిధి రామకృష్ణ సోమవారం టై, బెల్టులు, స్వీట్లు పంపిణీ చేశారు. స్కూల్ హెడ్‌మాస్టర్ ఎస్ఎం.స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కవి, రచయిత రాజ్‌మోహన్, స్టాఫ్ సెక్రటరీ కట్కూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎం.సుమలత, బి.సతీష్‌పాల్, బి.సునీత, ఎస్.రాజు, బి.సరోజ, వేణుగోపాల్‌రెడ్డి, టి.రాంగోపాల్, ఎండి.శంశొద్దీన్, వరలక్ష్మి పాల్గొన్నారు.

మాసూమ్ అలీ స్కూలులో..

దేశాయిపేట: వరంగల్ ఎల్‌బీనగర్‌లోని మాసూమ్ అలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వరంగల్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్పోర్ట్స్ లియో హర్షిత టీం సౌజన్యంతో సుమారు రూ.8వేల విలువగల నోట్‌బుక్స్‌ను సోమవారం అందచేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో క్లబ్ రీజియన్ చైర్మన్ కోదండపాణి, పూర్వ విద్యార్థి, క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ వంగరి వేణుగోపాల్, పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ బీవీఎస్.స్వామి, రావుల రాజీవ్, ఆర్‌కె.రాజు, పి.సురేందర్, ఉపాధ్యాయులు జయబాలరెడ్డి, కనకయ్య, భిక్షపతి, టి.శ్రీధరాచార్యులు, దేవేందర్, మోహన్, ఉమ, ట్రైనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం



మామునూరు: ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామానికి చెందిన ఎర్ర నగేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను సంగెం మండలం ఆశాలపల్లి గీతాంజలి పాఠశాలలో 2004 – 05లో నగేష్‌తో కలిసి చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.25 వేల ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. అలాగే, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సోల్తి కిరణ్‌గౌడ్, పసునూరి వేణుగోపాల్‌రెడ్డి, ఎలియ, జాన్ ప్రభాకర్, సంపత్, ప్రభాకర్, చక్రపాణి, మోతీలాల్, ఎల్లయ్య, హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ మచ్చిక రాజు చేయూతనందించారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



షీటీమ్ లోగో, వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న షీటీమ్ అధికారులు, విద్యార్థినులు

ఖిలా వరంగల్: నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని షీ టీమ్ ఇన్‌స్పెక్టర్ సుజాత సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటే నేరాలను పూర్తిస్థాయిలో అదుపు చేయవచ్చని అన్నారు. వరంగల్ ఉర్సు కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కంచి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మురళి అధ్యక్షతన బాలికలపై నేరాలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్న ఉదంతాలపై సోమవారం అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా సుజాత మాట్లాడుతూ బాలికలు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వాడకంలో విద్యార్థినులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సైబర్ నేరాలు జరిగితే టోల్‌ఫ్రీ 1930కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఆపదలో ఉన్నప్పుడు 87126 85257, 87126 85142, 87126 85270 నంబర్లలో సంప్రదించాలని వివరించారు. కార్యక్రమంలో మహేష్, సూర్య నారాయణ, వంశీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి



పుస్తకాల గదిని సీజ్ చేస్తున్న విద్యాశాఖ ఉద్యోగి

వరంగల్: విద్యాబోధన పేరుతో వ్యాపారం చేస్తున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గడ్డం నాగార్జున, హకీం నవీద్ కోరారు. వరంగల్ కొత్తవాడలోని గోల్డెన్ కిడ్స్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారన్న సమాచారం మేరకు విద్యాశాఖ అధికారులకు సోమవారం సమాచారం అందించారు. ఎంఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న సువర్ణ వెంటనే పాఠశాలకు చేరుకుని పాఠ్యపుస్తకాల గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా నవీద్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల దందాను అరికట్టాలని, తరచుగా అలాంటి పాఠశాలను సందర్శించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రోహిత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టుక నుంచి మరణం వరకు సేవలు



రషీద్ దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్, తదితరులు

వరంగల్ అర్బన్: మనుషి పుట్టుక నుంచే మరణించే వరకు సేవలందించేదే మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీ అని బల్దియా రిటైర్డ్ అడిషనల్ కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయం ఉద్యోగ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, వింగ్ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరు కాగా కార్యక్రమం ఉద్విగ్నభరితంగా మారింది. అనంతరం ఉద్యోగ విమరణ పొందిన ఏసీ అనిసుర్ రషీద్, పీహెచ్ వర్కర్లు ఎస్.సుశీల ఎం.సులోచన, హెల్పర్ ఎన్.లింగయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ ప్రకాశ్ రెడ్డి, ఎస్ఈలు కృష్ణారెడ్డి, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఏ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈలు బీఎల్ శ్రీనివాస్ రావు, రాజయ్య, సంజయ్, శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, జేఏసీ అధ్యక్షుడు గౌరీశంకర్, ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రీను, నాయకులు రాజారపు భాస్కర్, బాకం సంతోష్, మాదాసి సాంబయ్య, హరికుమార్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న జనార్దన్

ఖిలా వరంగల్: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ (డీసీఓ) సంజీవరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కేడల జనార్దన్ అన్నారు. రైతు భరోసా పథకం అమలు తీరుపై రైతుల వ్యక్తిగత అభిప్రాయాలను సోమవారం సేకరించారు. వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కేడల జనార్దన్, ఏఓ విజ్ఞాన్ అధ్యక్షతన రైతుల సర్వసభ్య సమావేశం, రైతు భరోసా పథకంపై రైతుల సలహాలు, సూచనల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వారు మాట్లాడుతూ రూ. 2లక్షల రుణమాఫీపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షురాలు సోల్తి భూమాత, బండి బాబురావు, హరేందర్, శ్రావణ్, నర్సయ్య, కొమురమ్మ, భిక్షపతి, వేమన్‌రెడ్డి, షణ్ముఖరెడ్డి, సతీష్, రాజేశ్వర్‌రావు, కుమారస్వామి పాల్గొన్నారు.